క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

సిరిసిల్ల: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లోని తొమ్మిది, పదో తరగతి చదివే దివ్యాంగ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం బుధవారం కోరారు. 2024–2025 విద్యాసంవత్సరంలో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్, ఇంటర్, ఒకేషనల్ చదివే విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఆగస్టు 31లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాల సందర్శన



విద్యార్థులతో కలిసి క్లాస్ వింటున్న డీఈవో రమేశ్‌కుమార్

సిరిసిల్లటౌన్: స్థానిక నెహ్రూనగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ బుధవారం సందర్శించారు. రికార్డులు పరిశీలించి సెలవు పెట్టిన ఉపాధ్యాయుల వివరాలు హెచ్‌ఎం భాగ్యరేఖను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. డీఈవో రమేశ్‌కుమార్, సెక్టోరల్ అధికారి శైలజ పాల్గొన్నారు.

బదిలీలు చేపట్టాలి

సిరిసిల్లటౌన్: కేజీబీవీ బదిలీల్లో తప్పనిసరి బదిలీ నిబంధన అమలుచేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని కుసుమ రామయ్య పాఠశాలలో ఏర్పాటుచేసిన టీపీటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బదిలీల ప్రక్రియలో కనీస అర్హత రెండేళ్లు నిర్ణయించినప్పుడు గరిష్ట పరిమితి ఎందుకు విధించలేదన్నారు. కేజీబీవీల్లో పనిచేసే ఉపాధ్యాయులు గత 15ఏళ్లుగా సుదూర ప్రాంతాల్లో ఇబ్బందులు పడుతూ పనిచేస్తున్నారన్నారు. కేజీబీవీలో పనిచేస్తున్న వృత్తివిద్యా శిక్షకులకు మిగతా ఉపాధ్యాయుల మాదిరిగా బదిలీలు చేపట్టాలన్నారు. టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రామనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గైనకాలజిస్టును నియమించాలి



వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆస్పత్రిలో గైనకాలజిస్టు వైద్యుడిని నియమించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్యకు బీజేపీ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గైనకాలజిస్టు లేకపోవడంతో వైద్య సేవలందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ సంతోష్‌బాబు మాట్లాడుతూ.. ఆస్పత్రిలో పూర్తిస్థాయి గైనకాలజిస్ట్ వైద్యులను నియమించి నిరుపేదలకు వైద్యసేవలందించాలని కోరారు. నాయకులు హన్మండ్లు, వివేక్‌రెడ్డి, మైలారం శ్రీనివాస్, నేరెళ్ల సాయి, మొక్షిత్, మేర్గు లక్ష్మణ్, నామాల శేఖర్, బిల్ల కృష్ణ, రాహుల్, శ్రీకాంత్, వెంకటేశ్, నేరెళ్ల కిరణ్, పండుగ హరీశ్, బొంబాయి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కార్యదర్శులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న డీఎల్‌పీవో రాజు

వీర్నపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో డీఎల్‌పీవో జోగం రాజు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్టు, ఎల్‌ఆర్‌ఎస్, తదితర వాటిపై అవగాహన కల్పించినారు. అనంతరం గ్రామాల్లో పారిశుధ్య పనులపై తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ



సిరిసిల్లఅర్బన్: పట్టణంలోని పద్మనగర్‌లో నిరుపేద యువతి శిరీష వివాహానికి 25వ వార్డు మాజీ కౌన్సిలర్ బింగి రామాంజనేయులు 50 కిలోల బియ్యం అందజేశారు. నూతన వధువును ఆశీర్వదించారు. వధువు కుటుంబ సభ్యులు ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు.

నత్తనడకన వంతెన పనులు

- గంజివాగు కల్వర్టు కష్టాలు తీరేదెప్పుడో ?
- ఏడాదిగా సాగు..తున్న పనులు
- పలుమార్లు తెగిన తాత్కాలిక రోడ్డు
- 5 కిలోమీటర్ల మేర అదనపు ప్రయాణం
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు



గంజివాగు హైలెవల్ కల్వర్టు కోసం నిర్మించిన పిల్లర్లు

బోయినపల్లి: అధికారుల అలసత్వం.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బోయినపల్లి–వేములవాడ ప్రధాన రహదారిలో మండలంలోని స్తంభంపల్లి గంజివాగు కల్వర్టు స్థానంలో రూ.1.80 కోట్ల అంచనాలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరుచేశారు. ఏడాది గడిచినా బ్రిడ్జి పనులు అసంపూర్తిగానే మిగిలాయి. గత మార్చివరకే పనుల అగ్రిమెంట్ గడువు పూర్తయింది. అయినా పనులు నత్తనడకన సాగుతున్నాయి. తాత్కాలిక రోడ్డువేసినా వర్షం కురిసిన ప్రతిసారి తెగడంతో రాకపోకలు నిలిచి పోయి వాహనదరారులు, తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పాల వ్యాపారులు, గీత కార్మికులు రోడ్డు తెగినపుడు వేములవాడ వెళ్లేడం కష్టతరమవుతోంది.

మూడుసార్లు తెగిన తాత్కాలిక రోడ్డు

హైలెవల్ బ్రిడ్జి స్థానంలో వేసిన తాత్కాలిక రోడ్డు ఇప్పటికే మూడుసార్లు తెగడంతో ప్రయాణికులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. బోయినపల్లి నుంచి వేములవాడ, వేములవాడ నుంచి గంగాధర వెళ్లే ప్రయాణికులు ఈ దారిగుండా వెళ్తారు. మధ్యలో పైపులువేసి పైన మట్టిపోసి తాత్కాలిక రోడ్డు వేస్తున్నారు. వర్షం కురిసినపుడు పైనుంచి వచ్చే వరద ఉధృతికి పైన పోసిన మట్టి మొత్తం కోసుకుపోయి పైపులు తేలి రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. తెగిన పరిసరాల్లో ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో పలువురు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

అదనంగా ఐదు కిలోమీటర్ల మేర ప్రయాణం

తాత్కాలిక రోడ్డు తెగిన సమయంలో బోయినపల్లి నుంచి వేములవాడ, వేములవాడ నుంచి బోయినపల్లి వెళ్లే వారు వయా అయ్యోరుపల్లి, రామన్నపేట, దేశాయిపల్లి మీదుగా ఐదు కిలోమీటర్ల మేర తిరిగి వెళ్తున్నారు. కొంతమంది ప్రయాణికులు రోడ్డు బాగుందని అనుకొని స్తంభంపల్లి కల్వర్టు వరకు వెళ్లి తెగిన కల్వర్టును చూసి తిరిగి వచ్చిన సందర్భాలున్నాయి.

వర్షాకాలం తర్వాత వంతెన పనులు!

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా సబ్ కాంట్రాక్టర్ పనులు నిర్వహిస్తున్నాడు. బిల్లులు రావడం లేదనే సాకుతో సబ్ కాంట్రాక్టర్ పనుల్లో జాప్యం చేస్తున్నట్లు సమాచారం. హైలెవల్ బ్రిడ్జికోసం ఏడు పిల్లర్లు నిర్మించి సుమారు రూ.కోటి మేర బ్రిడ్జి పనులు ఇప్పటికే పూర్తిచేసిన కాంట్రాక్టర్ బిల్లుల కోసం తిరుగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే వర్షాకాలం రావడంతో పనులకు అడ్డంకిగా మారింది. వర్షాకాలం అయిపోయే వరకు బ్రిడ్జి పనులు పూర్తయ్యేలా కనిపించడం లేదు. తాత్కాలిక రోడ్డు ఇంకా ఎన్నిసార్లు తెగి రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



గంజివాగు వద్ద ఈనెల 1న తెగిన తాత్కాలిక రోడ్డు

ఇబ్బంది పడుతున్నాం



బోయినపల్లిలో కిరాణా దుకాణం నడుపుతూ ఉపాధి పొందుతున్నా. సామాను కోసం వేములవాడ వెళ్లాలంటే ఇబ్బంది ఎదురవుతోంది. బ్రిడ్జి పక్కకు వేసిన రోడ్డు ఎప్పుడు తెగుతుందో తెలియదు.

– నంది రమేశ్, వ్యాపారి, బోయినపల్లి

ఐదు కిలోమీటర్లు అదనంగా..



గ్రామం నుంచి నిత్యం చాలామంది వేములవాడకు రాకపోకలు సాగిస్తారు. ఉదయం పాలు పోయడానికి చాలా మంది వెళ్తుంటారు. బ్రిడ్జి నిర్మాణంలో తాత్కాలిక రోడ్డు తెగడంతో రామన్నపేట, అయ్యోరుపల్లి గ్రామాల మీదుగా ఐదు కిలోమీటర్ల మేర అదనంగా తిరిగి వేములవాడకు వెళ్లాల్సి వస్తోంది.

– కస్తూరి బాపురెడ్డి, రైతు, స్తంభంపల్లి

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

గంభీరావుపేట: జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూయూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో బుధవారం మండల శాఖ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 25న వేములవాడలో జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నామని, సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, జాతీయ కార్యవర్గ సభ్యులు నంగునూరి శేఖర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. జిల్లాలోని జర్నలిస్టులు పాల్గొనాలన్నారు. సమావేశంలో మండలశాఖ నాయకులు ఎండీ మజీద్, మహేశ్, బండారి బాల్‌రెడ్డి, గౌరీ శంకర్, జగదీశ్, రవీందర్, కట్టెల బాబు, షరీఫ్, సామంతుల అనిల్, కృష్ణమూర్తిగౌడ్, ప్రవీన్, మనోజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జర్నలిస్టు సంఘం నాయకులు

కలెక్టర్‌కు వినతి

వీర్నపల్లి: జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జోసెఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ ఉపాధ్యక్షుడు వీటూరి సతీశ్, గుర్రం శివకుమార్, సీనియర్ జర్నలిస్టులు అరుణ్‌కుమార్, సాయికుమార్ పాల్గొన్నారు.

ఇంట్లోకి చేరిన నీటి తొలగింపు

సాక్షి స్పందన

వేములవాడరూరల్: ఇటీవల కురిసిన వర్షాలతో వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ఇళ్లలోకి నీరు చేరడంపై 'సాక్షి'లో 'ఇండ్లలోకి వర్షపు నీరు' అనే శీర్షికన బుధవారం కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు కార్యదర్శిని నివేదిక కోరారు. వెంటనే కార్యదర్శి సిబ్బందితో ఇంట్లోని నీరు తొలగించి సంబంధిత అధికారికి నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా ఇంటి యజమాని కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల నిరసన



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

తంగళ్లపల్లి: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని మండెపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు బుధవారం భోజన విరామ సమయంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ప్రతినెలా ఒకట తేదీన వేతనాలు చెల్లించాలని, పదోన్నతులు కల్పించాలని, బదిలీలు చేయాలన్నారు. ప్రిన్సిపాల్ మేడిపల్లి రమేశ్, ఉపాధ్యాయులు ఏ.చంద్రశేఖర్, కే.బాలరాజు, జి.అంజయ్య, ఎన్.శోభారాణి, ఏ.రేణుక, పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



చందుర్తి : మండలంలోని మూడపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులతో ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన సమావేశాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పోషణ, ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ మాట్లాడారు. చిన్నారులకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలన్నా రు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే ఆ రోగ్యంగా ఉండవచ్చన్నారు. ఏఎన్‌ఎం పుష్పలత, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు.


కొత్త ఓటర్ల నమోదు చేపట్టాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ సురేశ్

ముస్తాబాద్: 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులను ఓటర్లుగా నమోదు చేయాలని తహసీల్దార్ సురేశ్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వో సమావేశం బుధవారం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ..ఈనెల 20 నుంచి అక్టోబర్ 18 వరకు ఓటరు నమోదు ఓటరు జాబితా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు వంటివి ఉంటాయన్నారు. నాయబ్ తహసీల్దార్ భూపేశ్‌రెడ్డి, ఆర్‌ఐ రఘు, జిల్లా రిసోర్సు పర్సన్స్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



వేములవాడరూరల్: వేములవాడ ఏడీఏగా రామారావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. వేములవాడలో పనిచేసిన ఏడీఏ భాస్కర్ నిర్మల్‌కు బదిలీపై వెళ్లారు.

సంక్షిప్త వార్తలు

- **50వ రోజు పతావిష్కరణ**

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపడుతున్న నిత్య జాతీయ పతాకావిష్కరణ బుధవారంతో యాభైరోజులు నిండింది. ఈ సందర్భంగా డీఐఈవో వై. శ్రీనివాస్ మాట్లాడుతూ..విద్యార్థుల్లో జాతీయ భావం వెల్లివిరియడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ రఘునందన్, శ్రీధర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

- **సభ్యత్వ నమోదు**

ఇల్లంతకుంట: పీఆర్టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘంతోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేడారం హరికృష్ణ, కోమటిరెడ్డి హరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు పెంచాల సత్యనారాయణ, మండల బాధ్యులు గోనెసత్యం, అరవింద్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- **క్రీడాకారులకు పతకాలు**

సిరిసిల్ల అర్బన్: ఈనెల 16, 17, 18వ తేదీల్లో హర్యానా, చండీఘర్ పంచకులలోని ఒలింపిక్ భవన్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు తెలంగాణ నుంచి 48 మంది క్రీడాకారులు పాల్గొన్నారని కరాటే కోచ్ అక్కెనపల్లి వినోద్ తెలిపారు. పోటీల్లో జిల్లా నుంచి దమ్మిక కాయ్ షీతో ర్యూ కరాటే అకాడమీకి చెందిన క్రీడాకారుడికి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు.

- **ఎంఈవో సమీక్ష**

బోయినపల్లి: మండలకేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో బుధవారం స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ల ఆధ్వర్యంలో అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులతో ఎంఈవో శ్రీనివాస దీక్షిత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లీప్ అకౌంట్, ఎఫ్‌ఎల్‌ఎన్, ఎఫ్‌ఆర్‌ఎస్, ఎండీఎం, యూనిఫామ్స్, ఎఫ్‌ఏ–1 మార్కులు, బేస్‌లైన్ టెస్ట్, టీచర్స్ పాఠ్యపుస్తకాలు తదితర అంశాలపై చర్చించినట్లు ఎంఈవో పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తదితరులున్నారు.

- **షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి**

సిరిసిల్ల అర్బన్: ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ అమలుచేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పులి లక్ష్మీపతి అన్నారు. పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శి బియ్యంకార్ శ్రీనివాస్, కార్యవర్గం సభ్యులు గణేశ్, పోశెట్టి, దేవదాస్ తదితరులు పాల్గొనారు.

- **కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

వీర్నపల్లి: మండలకేంద్రంలో సీఐటీయూ అనుబంధం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షుడు మల్లారపు దేవయ్య ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ హాజరై మాట్లాడారు. వెల్ఫేర్ బోర్డులో జమైన రూపాయలను ప్రభుత్వాలు పక్కదారి పట్టిస్తున్నాయన్నారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటుకు నరేందర్, నాయకులు బుస రాజాం,గంగిపల్లి అంజయ్య రాజు, వెంకటేశ్, నర్సయ్య, జాఫర్, చందు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

- **ధర్నాకు తరలిరావాలి**

ఇల్లంతకుంట: మానకొండూర్ నియోజకవర్గం కేంద్రంలో గురువారం బీఆర్‌ఎస్ తలపెట్టిన ధర్నాకు మండల పార్టీ కార్యకర్తలు, రైతులు, తరలిరావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అర్హులైన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు, రైతులు అధికసంఖ్యలో తరలిరావాలన్నారు.

- **ప్లకార్డుతో యువకుడి బైఠాయింపు**

బోయినపల్లి: మండలంలోని నీలోజిపల్లికి చెందిన కూస శ్రీనివాస్ తన భార్యకు ఒకటి నుంచి మూడో తరగతి వరకు ప్రైవేట్ స్కూల్‌లో చదివిన సర్టిఫికెట్ ఇవ్వడం లేదని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ప్లకార్డుతో బైఠాయించాడు. తహసీల్దార్ పుష్పలతను సంప్రదించగా విచారణ చేపట్టిన అనంతరం సర్టిఫికెట్ జారీచేశామన్నారు. కోరెంలో ఎమ్మెల్యే పర్యటన ఉండడంతో కార్యక్రమానికి హాజరై కార్యాలయానికి వచ్చిన అనంతరం సర్టిఫికెట్ ఇచ్చామని తహసీల్దార్ పేర్కొన్నారు.

- **ఆయుర్వేద వైద్యంతో ఆరోగ్యం**

కోనరావుపేట: ప్రాచీనకాలం నుంచి వస్తున్న ఆయుర్వేద వైద్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మెడికల్ ఆఫీసర్ కల్యాణి అన్నారు. మండలంలోని కొలనూర్‌లో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ తిరుపతి, ఫార్మాసిస్ట్ ప్రణీత్, ఏఎన్‌ఎం సరోజ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



గంభీరావుపేట: మండలంలోని ముస్తఫానగర్ గ్రామంలోని ఎస్సీకాలనీ నాలుగో వార్డులో మురుగుగుంత దోమలకు నిలయంగా మారింది. ఈ గుంతలో మురుగునీరు నిలిచి, చెత్తాచెదారం పేరుకుపోగా దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– బండ రమేశ్, ముస్తఫానగర్, గంభీరావుపేట

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
రాజు, పంచాయతీ కార్యదర్శి, సెల్‌నంబర్ : 9550880616

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048

పోలీస్ బెటాలియన్‌లో పాత సామగ్రికి వేలం

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని సర్దాపూర్ 17వ పోలీస్ బెటాలియన్‌లో పాత సామగ్రిని వేలం వేస్తున్నట్లు కమాండెంట్ ఎస్.శ్రీనివాస్‌రావు బుధవారం తెలిపారు. పాత ఇనుప మంచాలు, పరుపులు, ప్లాస్టిక్ సామగ్రి, టేబుల్స్, కుర్చీలను ఆగస్టు 27న ఉదయం 10.30 గంటలకు వేలం వేస్తామన్నారు. మరింత సమాచారం కోసం 87126 57570 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	04	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	28	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	02	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	02	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	04	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	29	560
నందీశ్వర సూట్స్	03	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	35	448
పార్వతీపురం స్పెషల్	18	672
పార్వతీపురం సాధారణ	15	336

– వేములవాడ

భక్తురాలి ఫోన్ అప్పగింత



వేములవాడ: కరీంనగర్‌కు చెందిన భక్తురాలు బుధవారం రాజన్న ఆలయంలో ఫోన్ పోగొట్టుకుంది. ఎస్పీఎఫ్ ఏఎస్సై కరణ్‌సింగ్‌కు తెలపగా సీసీ కెమెరాలు, ఆలయ పరిసరాలను పరిశీలించి సెల్‌ఫోన్ గుర్తించారు. తన మొబైల్‌కు వెతికి అప్పగించినందుకు సదరు భక్తురాలు ఎస్పీఎఫ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపింది.

బంద్ విజయవంతం

కోనరావుపేట: ఎస్సీ వర్గీకరణకు నిరసనగా మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు దుకాణాలు బంద్ చేయించారు. మాలమహానాడు మండలాధ్యక్షుడు మూందాల శ్రీనివాస్, నాయకులు మాదాసు భూమయ్య, రవి, ఎరవెల్లి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మానేరు వంతెన వద్ద ప్రధాన రహదారిపై అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. అంతకముందు పాఠశాలలు, దుకాణాలు మూసివేయించారు.

చందుర్తి: మండలంలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు, దుకాణాలు హోటళ్లను మూసివేశారు. వర్గీకరణను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ తీరుపై నినాదాలు చేశారు. మాల మహానాడు ఐక్య వేదిక ఉపాధ్యక్షుడు బత్తుల కమలాకర్, మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, మాల మహానాడు మండల అధ్యక్షుడు నీరటి శ్రీనివాస్, నాయకులు సంటి ప్రసాద్, తిరుపతి, సతీశ్, పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన బంద్ విజయవంతమైంది. దుకాణాలు, వస్త్ర, వ్యాపార సంస్థలు,తెరుచుకోలేదు. మాలఅంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో దుకాణాలు మూసివేశారు. సాయంత్రం వరకు తెరుచుకోలేదు.

బోయినపల్లి: ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దని వర్గీకరణ వ్యతిరేక కమిటీ నాయకులు మందాల వరుణ్ కోరారు. మండలకేంద్రంలోని విద్యా సంస్థలైన మోడల్‌స్కూల్, హైస్కూల్, ప్రైవేటు పాఠశాలలు, దుకాణాలు, వ్యాపార సంస్థల బంద్‌లో ఆయన పాల్గొన్నారు. నాయకులు ప్రదీప్, ర్యాకం అరుణ్, శ్రీను తదితరులు ఉన్నారు.



కోనరావుపేట: కనగర్తిలో బంద్ నిర్వహిస్తున్న మాల మహానాడు కార్యకర్తలు



చందుర్తిలో నినాదాలు చేస్తున్న మాల మహానాడు, ఐక్య వేదిక నాయకులు

గంభీరావుపేట: గంభీరావు పేటలో విద్యా సంస్థలు, వాణిజ్య దుకాణాలు మూసివేశారు. మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, జిల్లా నాయకులు ఎగదండి స్వామి, మల్యాల రాజవీర్, బండ రమేశ్, ఎడబోయిన రాజు, చంద్రం, రాంచంద్రం, ఆదిత్య పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో..

ఎల్లారెడ్డిపేటలో మండలంలోని రాచర్లగొల్లపల్లి బస్టాండ్‌లో కామారెడ్డి, సిరిసిల్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అక్కడి నుంచి ఎల్లారెడ్డిపేట మండలకేంద్రానికి బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రొడ్డ రాంచంద్రం, రాష్ట్ర నాయకులు రాజ్‌కుమార్, నాయకులు విజయ్, జగన్, సాయి, చంద్,, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

రుద్రంగి: మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారసింహ స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ కొమిరె శంకర్ మాట్లాడారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. భక్తులు, ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

- **స్థల పరిశీలన**

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరంలో ఇటీవల మంజూరైన సబ్ స్టేషన్ స్థలాన్ని గ్రామస్తులతో కలిసి అధికారులు బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో సెస్ ఏడీ శ్రీధర్, ఎన్‌పీడీసీఎల్ ఏడీ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ రాకేశ్‌రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి తదితరులున్నారు.